విశాలాంధ్ర

ప్రకాశం

బాపట్ల

ఆదివారం 16 మార్చి 2025

8 పేజీలు


# వైసీపీ VS బాలినేని

- అధికారాన్ని అడ్డుపెట్టుకొని అవినీతి సామ్రాజ్యాన్ని సృష్టించాడు
- ఏం వ్యాపారం చేసి రూ.కోట్లు సంపాదించావు
- వైవి సుబ్బారెడ్డి లేకపోతే జగన్‌కి బంధువు ఎలా అవుతావు
- జగన్ ను ఓడించే స్థాయి నీది కాదు
- మాజీ మంత్రి బాలినేనిపై వైసీపీ నాయకుల ఫైర్

కాకినాడ జనసేన పార్టీ ఆవిర్భావ సభలో మాజీ రాష్ట్ర మంత్రి బాలినేని శ్రీనివాసలరెడ్డి చేసిన వ్యాఖ్యలు వైసీపీలో దుమారం రేగుతున్నాయి. నేరుగా జగన్‌ను టార్గెట్ చేసి వచ్చే ఎన్నికలలో నీ గెలుపును అడ్డుకుంటానని చేసిన వ్యాఖ్యలపై వైసీపీ శ్రేణులు మండిపడుతున్నాయి. అసలు బాలినేనికి రాజకీయ భిక్ష పెట్టిందే వైఎస్ రాజశేఖర్ కుటుంబమని,,ఆ కుటుంబంపై విమర్శలు చేయటం దుర్మార్గమని వైసీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

**విశాలాంధ్ర- ఒంగోలు:** ప్రకాశం జిల్లాలో వైసిపి పార్టీని నాశనం చేసింది బాలినేని శ్రీనివాసులు రెడ్డి అని వైసీపీ నాయకులు ధ్వజమెత్తారు. ఒంగోలులోని వైసిపి జిల్లా కార్యాలయంలో శనివారం జనసేన పార్టీ ఆవిర్భావ సభలో మాజీ సీఎం వైఎస్ జగన్ పై బాలినేని శ్రీనివాస్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ ఒంగోలు నియోజక వర్గం ఇన్‌ఛార్జి చుండూరి రవిబాబు మాట్లాడుతూ కాకినాడ సభలో మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తిరుమల వెంకటేశ్వర స్వామి సాక్షిగా చెబుతున్నానని అబద్దాలు మాట్లాడటం చూస్తుంటే అతనికి దేవుడు మీద భక్తి లేదని పూర్తిగా అర్థమవుతుందన్నారు. తన స్థాయి ఏమిటో తెలుసుకోకుండా వైయస్ జగన్ ఎలా గెలుస్తాడో చూస్తానని బాలినేని అనటం నవ్వు తెప్పిస్తుందన్నారు. కలిసి తిరిగిన వ్యక్తి గురించి మాట్లాడటం మిగతా 2 లో ...

## బాలినేని ఎదుగుదల ఓర్వలేకే విమర్శలు

- వైసీపీలో బాలినేనికి జరిగిన అన్యాయం అందరికీ తెలుసు
- కూటమి ప్రభుత్వ అంతర్గత విషయాలు మీకెందుకు
- వ్యక్తిగత దూషణలకు దిగితే మీ బండారాలు బయట పెడతాం
- బాలినేని విమర్శించే స్థాయి మీది కాదు
- మీడియా సమావేశంలో జనసేన పార్టీ కార్పొరేటర్ల ధ్వజం

**విశాలాంధ్ర- ఒంగోలు:** జనసేన పార్టీలో బాలినేని శ్రీనివాసరెడ్డి ఎదుగుతున్న స్పీడును ఓర్వలేకే వైసీపీ నాయకులు బాలినేనిపై విమర్శ చేస్తున్నారని జనసేన పార్టీ కార్పొరేటర్లు ధ్వజమెత్తారు. ఒంగోలులోని బాలినేని నివాసంలో శనివారం సాయంత్రం జనసేన పార్టీ కార్పొరేటర్లు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలినేని, వైవి సుబ్బారెడ్డి ల బంధుత్వం రాష్ట్రం మొత్తం తెలుసన్నారు. రాజకీయ విమర్శలలోకి కుటుంబ సభ్యులను ఎందుకు లాగుతారని ధ్వజమెత్తారు. జనసేన పార్టీలో మాజీ మంత్రి బాలినేనికి తగిన గౌరవం ఉండబట్టే వేదికపై కూర్చొనివ్వటమే కాకుండా మాట్లాడేందుకు కూడా అవకాశం ఇచ్చారని పేర్కొన్నారు. వైసీపీలో బాలినేని కి జరిగిన అవమానం ప్రస్తుతం వైసీపీలో ఉన్న నాయకులు అందరికీ తెలుసన్నారు. మేయర్ మార్పు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది తప్ప, వైసిపి కాదన్నారు. మేము బాలినేని అనుచరుల మే తప్ప, వైసీపీకి కాదన్నారు. మిగతా 2 లో ...

## విద్యాభివృద్ధికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి

- విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నిబద్ధతతో పనిచేస్తున్న ప్రభుత్వం
- విద్యా వ్యవస్థను దేశానికే ఆదర్శం
- కామేపల్లిలో బాలికల వసతి గృహ శంకుస్థాపనలో మంత్రి
- మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, మ్యారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య

2 లో

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

2 లో

# ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్,జిల్లా ప్రత్యేక అధికారి కృతికాశుక్ల

**విశాలాంధ్ర - బాపట్ల :** ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్,జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల అన్నారు.బాపట్ల సూర్యలంక బీచ్‌లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర,స్వచ్ఛ స్వర్ణాంధ్ర కార్యక్రమాలు బాగా జరుగుతున్నాయని ఆమె చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాలో పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులను నియమించిందన్నారు.జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలపై వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఇస్తామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మా ట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమాలను అమలు చేస్తున్నారని వివరించారు. ఇందుకోసం అధికారులకు దిశా నిర్దేశం చేశారన్నారు.స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలు జయప్రదానికి ప్రజల భాగస్వామ్యం కావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలు, గ్రామాల్లో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టి తడి చెత్త,పొడి చెత్త,ప్రమాదకర చెత్తను వేరు చేసే విషయంపై మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. సేకరించిన తడి, పొడి చెత్త,ప్రమాదకర చెత్తను చెత్త సంపద తయారీ కేంద్రానికి తరలించాలన్నారు.చెత్త సేకరించే సమయంలోనే వేర్వేరుగా చేసి తిరిగి వాటిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు.జిల్లాలోని 17 లక్షల మంది ప్రజలు ఉన్నారని,వారి కోసం ఈ కార్యక్రమం జరుగుతుందని ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. శనివారం సూర్యలంక బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో వేలాది మంది ప్రజలు భాగస్వాములయ్యారన్నారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ రాష్ట్రం స్వచ్ఛంగా ఉండాలనే మిగతా 2 లో ...

# వైసీపీ vs బాలినేని

(మొదటిపేజీ తరువాయి)

ఎందుకని మొహమాటం కొద్ది ఊరుకుంటుంటే వైయస్సార్ గురించి, వైయస్ జగన్ గురించి రోజు రోజుకి బాలు లేని నోటికి వచ్చినట్టు మాట్లాడుతుంటే చూస్తూ ఊరుకోమన్నారు. వై వి సుబ్బారెడ్డి లేకుండా వైయస్సార్ ఆయనకు బంధువు ఎలా అయ్యాడో బాలినేని చెప్పాలి అన్నారు. చెల్లిని ఇచ్చిన పాపానికి వై వి సుబ్బారెడ్డి తన కుటుంబానికి వచ్చిన ఉపవాసాలను కూడా వదులుకొని బాలినేని కి ఎమ్మెల్యే టికెట్ కోసం ఎంతక ప్రయత్నించారో మర్చిపోతే ఎలా అని ప్రశ్నించారు. మాగుంట కుటుంబాన్ని,జిల్లా నాయకులను ఒప్పించి బాలినేనికి టిక్కెట్ ఇప్పిస్తే బాలినేని త్యాగాలు చేశానని చెప్పుకోవటం హాస్యాస్పదంగా ఉందన్నారు. మంత్రి పదవిని త్యాగం చేశానని చెప్పుకోవడం ఒట్టిదేనన్నారు. బాలినేని సొంత ఊరు కొణిజేడు లో కంటి ఆస్తి ఒక్క ఎకరా కూడా అమ్మలేదన్నారు. క్యాసినో లకు వెళ్లానని, పేకాట ఆడతానని చెప్తూ రష్యా కు స్పెషల్ ఫ్లైట్లో, గోవా, శ్రీలంక లలో ఆయన ఆడిన పేకాటకు ఆయన తండ్రి సంపాదించిన ఆస్తులలో ఒక రూపాయి కూడా తాకలేదు అన్నారు. ఆర్య వైశ్యుల, బ్రాహ్మణుల ఆస్తుల జోలికి వెళ్లి వాళ్ల శాపాలు తగలటం వల్లే బాలినేనికి నేడు ఈ పరిస్థితి దాపురించింది అన్నారు. ఒంగోలు భూ ఆక్రమణలపై సిట్ వేస్తే ఎస్పీని మార్చేలా ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చింది బాలినేని కాదా అని ప్రశ్నించారు. అవినీతి సొమ్ము భయపడుతుందని భయంతోనే బాలినేని పార్టీ మారాలని గుర్తు చేశారు అధికారం ఉంటే పెత్తనం చెల్లాయించటం, లేకుంటే ఒంగోలు నుండి పలాయనం చిత్తగించటం బాలినేని నైజం అని విమర్శించారు. వైసిపి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సమావేశంలో మాజీ పి డి సి సి బ్యాంక్ చైర్మన్ మాదాసి వెంకయ్య, వైసిపి నాయకులు లంకపోతు అంజిరెడ్డి, వైసిపి కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## బాలినేని ఎదుగుదల ఓర్వలేకే విమర్శలు

బాలినేని పై వ్యక్తిగత దూషణలకు దిగితే, వైసిపి అక్రమాల గుట్టు రట్టు చేస్తామని హెచ్చరించారు. ఒంగోలు వైసిపి ఇన్చార్జి చుండూరి రవిబాబు టిడిపి కోవర్ట్ అన్నారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు గెలిచిన వెంటనే ఇంటికి వెళ్లి బొకే ఇచ్చిన ఘనత చుండూరి రవి బాబుకు దక్కుతుందన్నారు. బాలినేని దయతో జడ్పిటిసిగా గెలిచిన రవిబాబు సతీమణి ఒంగోలు మండలానికి ఏం అభివృద్ధి చేశారు చెప్పాలన్నారు. కొత్తపట్నం మండలంలో బాలినేని దయ దక్షిణ్యాలతో ఎంపీపీగా, ఎంపీటీసీగా గెలిచిన అంజిరెడ్డి అవినీతి బాగోతం అంతా తమకు తెలుస్తుంది. ఒంగోలులో వైసీపీ నాయకుల భూ అక్రమాల చిట్టా అంతా తమ వద్ద ఉందన్నారు. బాలినేని లేకపోతే ప్రస్తుతం వైసీపీలో ఉన్న నాయకులకు రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. ఒంగోలులో పేదలకు ఇళ్ల స్థలాల విషయంలో బాలినేని ఎంత టెన్షన్ పడ్డారో ప్రస్తుత వైసిపి నాయకులు అందరికీ తెలుసు అన్నారు. అయినా బాలినేనిపై వ్యక్తిగత విమర్శలు చేయటం సిగ్గుచేటు అన్నారు. మీడియా సమావేశంలో ఒంగోలు నగర కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, జనసేన పార్టీ నాయకులు గంటా రామానాయుడు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధంపై

## ప్రజలకు అవగాహన కల్పించాలి

ఉద్దేశంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు.పచ్చదనం పరిశుభ్రతా కార్యక్రమాల అమలులో ఇప్పటికీ కొంత వెనకబడి ఉన్నామన్నారు.రాబోయే రోజుల్లో సింగపూర్,లండన్ లాంటి దేశాలకు దీటుగా మన రాష్ట్రంలో పారిశుధ్య కార్యక్రమాలు అమలు చేయాలన్నారు.మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం పండుగ వాతావరణాన్ని కల్పిస్తుందన్నారు.ఈ సందర్భంగా సూర్యలంక బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల,జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,ఎమ్మెల్యే నరేంద్రవర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, పారిశుద్ధ కార్మికులు,అధికారులతో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు.స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,జిల్లా ఎస్పీ తుషార్ డూడి,జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్,జిల్లా అటవీ శాఖ అధికారి భీమయ్య,జిల్లా ఉద్యానవనశాఖ అధికారి జెన్నెమ్మ,జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు,డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించకుండా ప్రజలందరూ తమ వంతు బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపు నిచ్చారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడంతో పాటు జీరో వేస్ట్ మార్కెట్ల ఆవిష్కరణ దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజలందరూ సహకరించాలని ఆమె కోరారు. ' స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ' కార్యక్రమంలో ప్రతినెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛత దివస్ లో భాగంగా ఒంగోలు నగరంలో నిర్వహించిన పలు కార్యక్రమాలలో స్థానిక శాసనసభ్యులు డి.జనార్దన రావు, మేయర్ గంగాడ సుజాత లతో కలిసి ఆమె పాల్గొన్నారు. తొలుత దక్షిణ బైపాస్ రోడ్డులోని జిల్లా ట్రెజరీ కార్యాలయం సమీపంలో జాతీయ రహదారి వెంట మొక్కలను వీరు నాటారు. అనంతరం పి.టి.సి. రోడ్డు లోని ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏ.బి.సి. సెంటర్ ప్రాంగణంలో వ్యర్థాలతో ఆకర్షణయంగా రూపొందించిన పార్కును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఆ ప్రాంగణం మొత్తాన్ని వీరు కలియతిరిగి ఆసక్తిగా పరిశీలించారు. కుక్కలకు కుటుంబ నియంత్రణ చేస్తున్న విధానాన్ని వైద్యుల ద్వారా తెలుసుకున్నారు. చివరగా కొత్త కూరగాయల మార్కెట్లో మెప్మా మహిళలకు నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి బట్టతో, జ్యూట్ తో చేసిన సంచుల వినియోగాన్ని పెంచేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ విని యోగాన్ని తగ్గించడంతో పాటు ఇతర వ్యర్థాలను కూడా సుందరీకరణ దిశగా వినియోగించుకునేలా దృష్టి సారించినట్లు తెలిపారు. ఒంగోలు నగరంతో పాటు జిల్లాలోని అన్ని మార్కెట్లలోనూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి జీరో వేస్ట్ మార్కెట్లుగా వాటిని తీర్చి దిద్దడంపై ప్రత్యేక దృష్టిసా రించా మన్నారు. కూరగాయల వ్యర్థాలను కూడా కంపో స్టుగా మారుస్తామన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంలో మహిళలు, ముఖ్యంగా స్వయం సహాయక సంఘాలలోని వారు చురుకైన పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. శాసనసభ్యులు మాట్లాడుతూ పరిశుభ్రమైన ఒంగోలు ఆవిష్కరణ లక్ష్యంగా చర్యలు చేపట్టామన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడంతో పాటు నగరంలో గ్రీనరీ పెంచుతున్నామని, ప్లాంటేషన్ కు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. మేయర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చట్టం ఉన్నదని, ప్రజలు కూడా సహకరించాలని కోరారు. కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన చర్యలను వివరించారు. పర్యావరణాన్ని, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడము కోసం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరంపై డిగ్రీ చదువుతున్న శ్రావ్య అనే విద్యార్థి చెప్పిన మాటలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజల ను ఈ దిశగా ఆలోచింపచేసాయి. అనంతరం మెప్మా మహిళలకు, మార్కెట్లో సరుకులు కొనుగోలు కోసం వచ్చిన ప్రజలకు జ్యూట్ మరియు బట్టతో చేసిన బ్యాగులను పంపిణీ చేశారు. డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, మెప్మా పి.డి. శ్రీహరి, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి

# సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి

విశాలాంధ్ర-జరుగుమల్లి : రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని, వసతి గృహాల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి కార్పొరేట్ విద్యకు దీటుగా విద్యను అభ్యసించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. కొండపి నియోజక వర్గం, జరుగుమల్లి మండలం, కామేపల్లిలో రూ.1.94 కోట్లతో నిర్మించనున్న బాలికల వసతి గృహానికి శనివారం ఉదయం మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణతో కలసి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి, శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కామేపల్లి జడ్పీ హై స్కూల్ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించాలన్న లక్ష్యంతో ఈ పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారన్నారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమైన కామేపల్లి జడ్పీ హై స్కూల్ బాలికల వసతి గృహానికి కూటమి ప్రభుత్వం ఏర్పడిన 8 నెలల పాలనలోనే ఈ హాస్టల్ మంజూరు చేసి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. వసతి గృహాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. 140 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వసతి గృహాల్లో వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని, ప్రకాశం జిల్లాలో 38 వసతి గృహాలలో వసతుల కల్పనకు 14 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం గృహ నిర్మాణ లబ్దిదారులకు ఒక లక్షా 80 వేలు ఇచ్చేదని, చాలామంది పేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో ఇల్లు నిర్మించుకోలేక పోవడం జరిగిందని, గృహ నిర్మాణ లబ్దిదారుల ఆర్థిక ఇబ్బందులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలు, బీసీ లబ్దిదారులకు రూ.50వేలు, ఎస్టీ లబ్దిదారులకు 75 వేలు, పీవీటీజీ లబ్దిదారులకు లక్ష రూపాయలు అదనపు ఆర్థిక సహాయం అందిస్తోందని, గృహ నిర్మాణ లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని త్వరగా ఇళ్లు పూర్తి చేసుకోవాలన్నారు. రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ కామేపల్లి గ్రామంలో ఒక కోటి 94 లక్షలతో బాలికల వసతి గృహానికి ఈ రోజు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి చేతుల మీదుగా భూమి పూజ చేసుకోవడం చాలా సంతోషకరమన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన అన్నారు.

# విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు

## కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ఒంగోలు బ్యూరో-విశాలాంధ్ర : విద్య ఆవశ్యకతను తెలియజేస్తూ విద్యార్థులలో స్ఫూర్తిని నింపుతున్న జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా ఈ దిశగా మరింత చొరవ చూపారు. ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు రాసే సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులతో ఈనెల ఒకటో తేదీన జూమ్ మీటింగ్ నిర్వహించిన కలెక్టర్... ఇప్పుడు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతోనూ అదే రీతిలో ముచ్చటించారు. ఈసారి ప్రత్యక్షంగా వారితో కలిసి కొన్ని నిమిషాలు గడిపారు. శనివారం ఒంగోలులోని పి.వి.ఆర్. బాలికల ఉన్నత పాఠశాలకు వెళ్లి పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా, సానుకూల దృక్పథంతో పరీక్షలు రాయాలని విద్యార్థినులకు సూచించారు. జిల్లా విద్యాధికారి .కె.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కామన్ ఎగ్జామినేషన్స్ బోర్డు కార్యదర్శి శ్రీనివాసరావు, మండల విద్యాధికారి టి.కిషోర్ బాబు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం

విశాలాంధ్ర-మార్కాపురం : ప్లాస్టిక్ వాడకంతో ఎన్నో అనర్థాలు ఉన్నాయని, అందరి లక్ష్యం ప్లాస్టిక్ రహిత సమాజమే కావాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక గడియారం స్తంభం సెంటరులో నిర్వహించిన 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్' కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధించి, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఒకసారి వాడి పడేసే ఈ ప్లాస్టిక్ వాడరాదన్నారు. ప్లాస్టిక్ వాడకం వలన అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. దీనిపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తదనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. సమీపంలోని చిరు వ్యాపారులకు ప్లాస్టిక్ వాడకంపై జరిగే నష్టంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సహదేత్ వెంకట్ త్రివినాగ్, మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణ రావు, ఎఎంసి మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, టిడిపి నాయకులు వక్కల గడ్డ మల్లికార్జునరావు, తాళ్లపల్లి వెంకటసత్యనారాయణ, బొగ్గు శేఖరరెడ్డి, మాలపాటి వెంకటరెడ్డి, డి. మస్తానయ్య 33వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ నాలి కొండయ్య, బిజేపీ నియోజకవర్గ ఇన్చార్జి సివి క్రిష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి

**-స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**-గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**

విశాలాంధ్ర-గిద్దలూరు : స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయం నుండి మెయిన్ బజారు మీదుగా పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం "స్వచ్ఛ ఆంధ్ర " ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో గిద్దలూరును ముందంజలో ఉంచడంతో పాటు ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతి నెల మూడవ శనివారం జరిగే కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ పాల్గొని గిద్దలూరు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలో ప్లాస్టిక్ ను పూర్తిగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేయాలన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పట్టణాన్ని, వార్డులను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలన్నారు. కాలుష్య కారకాలైన ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించి ప్లాస్టిక్ రహిత పట్టణంగా గుర్తింపు తీసుకురావాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సీరియస్‌గా తీసుకొని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, కమిషనర్ ఐ. శ్రీనివాసులు, ఎమ్మార్వో ఆంజనేయరెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని ఎంబీఆర్ కళ్యాణ మండపంలో కొంగలవీడు గ్రామానికి చెందిన చేరెడ్డి రామమోహన్ రెడ్డి కుమార్తె రోహిణి మరియు అశ్విని కుమార్ లకు జరిగిన వివాహ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లుగా విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొమరోలు విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమత్తుల నేపథ్యంలో మండలంలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. మండలంలోని విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## అలంకారప్రాయంగా చెత్త సంపద కేంద్రాలు

**-అధికారులు వెంటనే స్పందన**

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని చెరువుకొమ్ముపాలెం గ్రామంలో ఉన్న డంపింగ్ యార్డు పై ప్రచురించిన అలంకారప్రాయంగా చెత్త సంపద కేంద్రాలు వార్తపై వెంటనే అధికారులు స్పందించి డంపింగ్ యార్డు చుట్టూ ఉన్న చిల్ల చెట్లను తొలగించారు. అలాగే త్వరలోనే డంపింగ్ యార్డ్ పై దొంగలు ఎత్తుకెళ్లిన రేకులు నిర్మిస్తామని అధికారులు తెలిపారు.

## వెలిగొండ ప్రాజెక్టు

## ముంపు గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : వెలిగొండ ప్రాజెక్ట్ ముంపు గ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయాకు యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ గెజిట్ నోటిఫికేషన్‌లో ఉన్న జాబితా ప్రకారం వరుస క్రమంలో పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. గెజిట్‌లో ఉన్న ప్రతి ఒక్కరికి ప్యాకేజీ మంజూరు చేయాలని కోరారు. ముంపు గ్రామాల పునరావాస కాలనీలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ప్యాకేజీ ఇవ్వాలన్నారు. ఆర్ ఆర్ ప్యాకేజీ, నష్టపరిహారం తదితర విషయాల్లో పార్టీలకతీతంగా పక్షపాత ధోరణితో కాకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత వరుస క్రమంలో ఇవ్వాలని కోరారు. ఆయన వెంట దోర్నాల వైసీపీ మండల పార్టీ కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ భర్త కోటకొండ కోటేశ్వరరావు, వార్డు నెంబర్ మల్ల పెద్దగాలిం,మాజీ సర్పంచ్ మోటకట్ల అక్కిరెడ్డి,నాయకులు ఆవుల నాగిరెడ్డి, ఏరువ సహదేవుడు,సానికొమ్ము పుల్లారెడ్డి,ఆవుల శ్రీనివాసరెడ్డి,గుర్రం ముత్యాలయ్య,రేల రమణారెడ్డి, భోగెం రామకృష్ణుడు,తంగిరాల ఆవులయ్య, భూతపాటి రామయ్య, మండ్లా రామయ్య, గుర్రం నడిపి అల్లూరయ్య, చిన్న మస్తాన్, నాసర్ రెడ్డి, అంజి, నరసింహులు, తదితరులు ఉన్నారు.

## బంగారు బాల్యంపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-ముండ్లమూరు : బంగారు బాల్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో ఆర్ జనార్దన్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణ అలవర్చుకోవడానికి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కృషి చేయాలి అన్నారు. గ్రామాలలో ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. చిన్నారులను పనులకు తీసుకువెళ్లినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాతపూడి మోజెస్ రత్నం రాజు, వైద్యాధికారిణి ఎంజాస్మిన్, ఏపీఎం ఎం హనుమంతరావు, అంగన్వాడీ సూపర్వైజర్ సునీత, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 'పది' విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష రాయడానికి అవసరమైన పరీక్ష ప్యాడ్, పెన్నులు, స్కేల్ మొదలైన పరీక్ష సామగ్రిని యడవల్లి గ్రామానికి చెందిన యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ మొగ్గ. పిచ్చయ్య ఇదే పాఠశాల హిందీ ఉపాధ్యాయులు తన సొంత నిధులు ఖర్చు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మమ్మకు శనివారం అందజేయగా వాటిని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొని పిచ్చయ్యను అభినందించారు.

## 'పది' పరీక్షలకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-ముండ్లమూరు : పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్ మాధవి లత, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కే పూర్ణచంద్రరావు శనివారం తెలిపారు. మండలంలోని ఎనిమిది పాఠశాలల్లో 480 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వారు చెప్పారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 220 మంది విద్యార్థులు, పదిమంది ఇన్విజిలేటర్లు పది రూములు, ఆదర్శ పాఠశాలలో 260మంది విద్యార్థులు, 11 రూములు, 11 మంది ఇన్విజిలేటర్లు, నియమించమన్నారు.

## శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న కదిరి కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారిని , భైరవకోనలో శ్రీ. త్రిముఖ దుర్గా బర్గులేశ్వర స్వామి ,కాలభైరవ స్వామి వార్లను శనివారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కుటుంబ సభ్యులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భైరవకోనలో జలపాతాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కమర్షియల్ ట్యాక్స్ అధికారిణి అరుణ,వాణి ,సుధా,మాధవి,నిశిత,తదితరులు పాల్గొన్నారు.

## కంబాలదిన్నెలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండలంలోని కంబాలదిన్నె గ్రామం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల నందు డాక్టర్ ఏడుకొండలు ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గద్దె ఏడుకొండలు మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ వినియోగించరాదన్నారు. గుడ్డ సంచులు వినియోగించుకోవాలన్నారు. స్వర్ణాంధ, స్వచ్ఛ ఆంధ్ర కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, గోళ్ళ భాస్కరరావు, గోళ్ళ వీరబాబు, సూర గోవిందమ్మ, ఓరుగంటి సుబ్బమ్మ, మల్లెల శ్రీనివాసులు, ఉమ్మడి పద్మ , నల్లబోతుల జయమ్మ, యాదాల చెన్నకేశవులు, పోక శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పన్నులు వసూలు చేయాలి: ఎంపీడీవో

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి ఇంటి పన్నులు వసూలు చేయాలని ఎంపీడీవో ఆర్ జనా ర్దన్ తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో దొరికే చెత్తను చెత్త సంపద కేంద్రాలకు తరలించి ఎరువుగా తయారుచేసి దాని ద్వారా వచ్చిన ఆదాయంతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. గ్రామంలో ప్రతి ఇంటి నుండి నూరు శాతం ఇంటి పనులు వసూలు చేయాలన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన కార్యక్రమాలను నూరుశాతం పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మండల కార్యకర్తల సమావేశం జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పామూరు : స్థానిక వైసీపీ కార్యాలయంలో ఆదివారం జరుగు కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల వైసీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి పిలుపునిచ్చారు. సమావేశమునకు కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణ యాదవ్ హాజరవుతారు. సమావేశంలో మండల కమిటీలపై సమీక్ష నిర్వహించబడును. మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమం సీనియర్ నాయకులు గట్లా విజయభాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ గంధం ఏసురత్నం,కో-ఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్, ఎంబిటి నాయబ్ రసూల్, పావులూరి ఆదినారా యణ, పాలేటి ప్రేమకుమార్, గంధం చిన్న పెద్దయ్య,కోరే శ్రీనివాసు లరెడ్డి,ఎలిక నాగరాజు, రెక్కల సాయి,ఇర్రి వెంకటేష్ పాల్గొన్నారు.

# మహిళా రక్షణే ప్రథమ కర్తవ్యం

## -శక్తి టీమ్‌లను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-ఒంగోలు: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల భద్రతకై ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ వారు రూపొందించిన "శక్తి" యాప్ ను గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్కాపురంలో జరిగిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆవిష్కరించినారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ దామోదర్ మాట్లాడుతూ మహిళలు భద్రతే లక్ష్యంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'శక్తి' యాప్ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రత్యేకంగా జిల్లాలో శక్తి టీమ్స్‌ను శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జెండా ఊపి ప్రారంభించారు. క్రొత్తగా ఏర్పాటు చేసిన శక్తి టీమ్స్ తో జిల్లా పోలీసు కార్యాలయంలో మమేకమై, వారు నిర్వర్తించే విధులు, చేపట్టాల్సిన కార్యక్రమాలను జిల్లా ఎస్పీ వివరించారు. రాష్ట్రంలో మహిళల పట్ల ఎటువంటి దాడులు, అఘాయిత్యాలు, వేధింపులు లేకుండా చేసేందుకుగాను ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 'శక్తి టీమ్స్' ను జిల్లాలో ఏర్పాటు చేసామని ఎస్పీ తెలిపారు. ఈ శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, పార్కులు, ఆర్టీసీ బస్టాండ్లు, ముఖ్య కూడళ్ళను మఫ్టీలో నిఘా ఉంచుతుందని, ఈ శక్తి టీమ్స్ బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులు అరికట్టడం, నేరాలను నిరోధించడం, తక్షణ సాయం అందించి వారికి రక్షణ కవచంగా నిలిచేలా పని చేస్తారు. మహిళా వివక్ష, హింస, లైంగిక వేధింపులకు సమాజంలో స్థానం లేదన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఆరు బృందాలు ఒంగోలు - 3, దర్శి -1, కనిగిరి -1, మార్కాపురం -1 సబ్ డివిజన్లలో విధులు నిర్వర్తిస్తాయన్నారు. ఈ టీమ్స్‌లో ఎస్సై నేతృత్వంలో ఇద్దరు మహిళా సిబ్బంది, ముగ్గురు కానిస్టేబుళ్లు మొత్తం ఆరుగురు సభ్యులు ఉంటారన్నారు. ఈ బృందాలు మఫ్టీలో విధులు నిర్వహిస్తాయన్నారు. ఆపద సమయంలో శక్తి యాప్ నకు వచ్చే ఎస్.ఓ.ఎస్.కాల్స్, డయల్ 112/100 కాల్స్ తో సంఘటన స్థలంకు ఈ టీమ్స్ వెళ్తాయన్నారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, మహిళా పియస్ సిఐ సుధాకర్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు తాలూకా అజయ్ కుమార్, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## 'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

విశాలాంధ్ర-సింగరాయకొండ : స్థానిక బాలికల గురుకుల పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న బాలికలకు పబ్లిక్ పరీక్షలు బాగా రాయాలని స్థానిక ఎస్సై బి మహేంద్ర అన్నారు. శనివారం స్థానిక కళాశాల ప్రిన్సిపల్ కే రమాదేవి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి కె. శ్రీనివాసులు మరియు స్థానిక ఎస్సై బి మహేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్య చాలా కీలకమైనదని ఈ స్థాయి దాటి ముందుకు వెళితే జీవితంలో స్థిరమైన ఫలితాలు సాధిస్తారని కష్టపడి ఇష్టంతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని చిన్నారులను ఆశీర్వదించారు. అనంతరం అట్టలను, పెన్నులు బహుకరించారు. ప్రధానోపాధ్యాయులు అర్రిబోయిన రాంబాబు, అంబటి బ్రహ్మయ్య పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండలంలోని మోపాడు పంచాయతీకి చెందిన మోరబోయిన చిన హుస్సేన్ రావు కుమార్తె వివాహ వేడుకలు శనివారం నిర్వహించారు. వివాహ వేడుకలలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టీడీపీ నేత యారవ శ్రీనివాసులు, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, మోపాడు సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య లు పాల్గొని నూతన వధువును ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జడ్పీటీసీ మోరబోయిన హుస్సేన్ రావు యాదవ్, బిల్డర్ పువ్వాడ వెంకటేశ్వర్లు, పాలపర్తి వెంకటేశ్వర్లు నీరు కట్టు నాయబ్ రసూల్ , ఇర్ల నరసింహారావు, రాహుల్, పచ్చవ బాబు తదితరులు పాల్గొని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-ఒంగోలు: టీడీపీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన ఆర్థిక సహాయ చెక్కులను లబ్దిదారులకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివిధ ఆరోగ్య కారణాల రీత్యా ఆసుపత్రిలలో వైద్య కోసం నియోజకవర్గంలో 32 మందికి 52 లక్షల 38 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కుల రూపంలోఅందచేసారు.

## గిరిజన వసతి గృహాలు తనిఖీ

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన గిరిజన ప్రసూతి వార్డును యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని గిరిజనులకు ఈ వార్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఆసుపత్రి యందు బోరు సౌకర్యం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఆసుపత్రిలో సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని తెలియజేశారు. అనంతరం గిరిజన వసతి గృహాన్ని పరిశీలించారు దోర్నాల మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, షేక్ మాబు, దొడ్డ శేషాద్రి, చంటి, ఈదర మల్లయ్య, ఇరకసాని దేవయ్య యాదవ్,షేక్ నజీర్ భాషా, షేక్ మంజూరు భాషా, చెన్నారెడ్డి, సోమేపల్లి శేఖర్, కే రాజేంద్ర,రాఘవ, దర్శనం దేవయ్య, గుటక సుబ్బరాయుడు, ఎంపీడీవో నాసర్ రెడ్డి, సిడిపిఓ కమల కుమారి, హాస్టల్ వార్డెన్ విజయలక్ష్మి, దోర్నాల డాక్టర్స్ సంజీవ్, లావణ్య ఆసుపత్రి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావులు పాల్గొన్నారు.

## పెద్దదోర్నాలలో స్వచ్ఛాంధ్ర..స్వచ్ఛాంధ్ర దివాస్

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : ప్లాస్టిక్‌ను నిర్మూలించి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఎర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎలక్షన్ బాబు తెలిపారు. శనివారం మండల కేంద్రమైన దోర్నాలలోని జరిగిన "స్వచ్ఛ దివాస్... స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో భాగంగా శ్రీశైలం రోడ్డు నందు, కొత్త మసీదు వద్ద, టీ టైం వద్ద, బిఎస్ఎన్ఎల్ టవర్ వద్ద చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. స్థానిక చెక్‌పోస్టు వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి స్థానిక నటరాజ్ సెంటర్ వద్ద. మానహారం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ "స్వచ్ఛ ఆంధ్ర" కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్వయంగా చీపురు పట్టి రోడ్లను, వీధులను శుభ్రపరిచారు. నటరాజ్ సెంటర్ లో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జున రెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, షేక్ మాబు, దొడ్డ శేషాద్రి, చంటి, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి,ఈదర మల్లయ్య, ఐనముక్కల చెన్నారెడ్డి,, ఇరకసాని దేవయ్య యాదవ్, సోమేపల్లి శేఖర్, కే రాజేంద్ర, పఠాన్ ఖాన్, షేక్ నజీర్ భాష, గుంటక సుబ్బరాయుడు, వంటేరు రాఘవ, చెంచయ్య రఫీ, షేక్ మంజురు భాష కడిమెట్ల శ్రీనివాస యాదవ్,రామచంద్ర కోట టిడిపి నాయకులు సుబ్బరాయుడు, దర్శనం దేవయ్య, ప్రభుత్వ అధికారులు, ఎంపీడీవో నాసర్ రెడ్డి, సిడిపిఓ కమలాదేవి, పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు, ఎంఈఓ మస్తాన్ నాయక్, జనసేన నాయకులు మురళీ, గుర్రం ప్రసాద్, టీడీపీ కూటమి నాయకులు, పారిశుధ్య కార్మికులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇసుక మాఫియాకు అడ్డాగా కొండేపి నియోజకవర్గం

### - కాంగ్రెస్ ఇన్‌ఛార్జి శ్రీపతి సతీష్ ఆరోపణ

విశాలాంధ్ర-ఒంగోలు: కొండేపి నియోజకవర్గంలోని జరుగుమల్లి మండలంలోని పాలేరు నదీ పరివాహ ప్రాంతంలో పదుల సంఖ్యలో ప్రొక్లైనర్లను మోహరించి టిప్పర్లతో యదేచ్చగా ఇసుక మాఫియా కు తెర లేపారని కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీపతి సతీష్ ఆరోపించారు. రోజుకు వేల టన్నులలో ఇసుకను తవ్వి నదీ గర్భంలో సుమారు 12, 13 అడుగులు గుంటలు చేస్తున్నారని మైనింగ్ అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నారని సతీష్ ఆరోపించారు. మైనింగ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన చోద్యం చూస్తున్నారు తప్ప ఏమాత్రం ఉలుకు పలుకు లేదని మొక్కుబడిగా ఒక టిప్పర్ ను సీజ్ చేసి పేపర్ ప్రకటన చేస్తున్నారు మళ్ళీ అది మరసటి రోజు యదేచ్చగా తిరుగుతుందని,మైనింగ్ అధికారు జవాబులు వెతుక్కుంటున్నారు తప్ప ఎటువంటి చిత్తశుద్ధి లేదని కంచె చేను మేస్తే ఎవరికి చెప్పాలని అన్నారు. ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం పెట్టామని చెప్తున్నా అది అక్కడ అమలు చేస్తున్నారో తెలపాలన్నారు ఉచిత ఇసుకంటే ప్రజలకు ఉచితంగా ఇవ్వాలని కానీ ఇక్కడ ఇసుక వ్యాపారులకు ఉచితంగా అమ్ముకోమనే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని తెలిపారు టంగుటూరు,జరుగుమల్లి,పొన్నలూరు మండలాల్లో మైనింగ్ మాఫియా జరుగుతుందని రోజుకు 30 లక్షలు విలువ చేసే ఇసుక గ్రావెల్ తరలిస్తున్నారని పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నారని త్వరలో పూర్తి వివరాలు కలెక్టర్ గారికి అందజేస్తామని సతీష్ తెలిపారు.

## వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : వెలిగొండ ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయుటకు తగు చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు రావెళ్ల మాలకొండయ్య కోరారు. శనివారం వెలిగండ్ల బస్టాండ్ సెంటర్ నందు శనివారం కరపత్రాలు పంపిణీ చేసారు. ఈనెల 8 నుంచి 17 తేదీ వరకు సిపిఐఎం ప్రజా చైతన్య యాత్రలు చేపట్టిన ఈ నెల 20 గురువారం కనిగిరి ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని జయప్రదయాలని కోరుతూ, ఈ నిరసన కార్యక్రమానికి మండలములో ఉన్న ప్రజానీకం, రైతులు, ఉద్యోగ, కార్మికులు కదిలి రావాలని వారు పిలుపునిచ్చారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-మార్కాపురం : నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురి వైద్య ఖర్చుల నిమిత్తం సిఎంఆర్ఎఫ్ నుండి మంజూరైన చెక్కులను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శనివారం సాయంత్రం పంపిణీ చేశారు. మొత్తం 18 మందికి రూ. 27.19లక్షలు మేర నిధులు మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య విషయంలో ప్రభుత్వం ఎంతటి ఖర్చుకైనా వెనుకాడటం లేదన్నారు. అర్హత కలిగిన వారి వైద్య ఖర్చులో ప్రభుత్వ వాటా తప్పక ఉంటుందని, దీన్ని అవసరమైన వారు సద్వినియోగం చే సుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మాలపాటి వెం. కటరెడ్డి, కృష్ణా, నర్సిరెడ్డి, చాగంటి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ శంకరన్ చేసిన సేవలు మరువలేనివి

**– ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్, జిల్లా ప్రత్యేక అధికారి కృతికా శుక్ల**

**విశాలాంధ్ర – బాపట్ల :** పేద ప్రజల సంక్షేమా నికి ఎస్ఆర్ శంకరన్ చేసిన సేవలు మరువలేనివని ఇంటర్మీడి యట్ బోర్డు కమిషనర్, జిల్లా ప్రత్యేక అధికారి కృతికా శుక్లా అన్నారు.బాపట్ల కలెక్టరేట్‌కు మొదటిసారిగా వచ్చిన ఆమె కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ విగ్రహానికి పుష్పమాలలతో ఘనంగా నివాళు లర్పించారు.ఆమె వెంట జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి,జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులు ప్రశ్నించేతత్వం అలవర్చుకోవాలి

**విశాలాంధ్ర–రేపల్లె :** వినియోగదారులు వ్యాపారుల వద్ద ఉన్న వస్తువులను సరుకులను పరిశీలించి ప్రశ్నించేతత్వం పెరిగినప్పుడే నాణ్యమైన వస్తువులు వాస్తవమైన ధరలకు లభిస్తాయని రేపల్లె మండల పారా లీగల్ వాలంటీర్ రాచ బత్తుని శ్రీనివాసరావు అన్నారు. శనివారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని 22, 23,24 వార్డులలో ప్రజలకు ఉచిత న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎల్వి శ్రీనివాసరావు మాట్లాడుతూ మారిన చట్టాలకు అనుగుణంగా వస్తువులపై ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు వ్యాపారస్తులు

విక్రయిస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవచ్చునన్నారు.ఇకనుంచి వినియోగదారుల హక్కుల కమిషన్‌కు వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని,కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ ఇందుకోసం వాట్సప్ చాట్ తీసుకొచ్చిందని వాట్సప్ నెంబర్ 8800001915కు టైప్ చేసి అక్కడ సూచనలు ఆధారంగా వివరాలు నమోదు చేసే జాతీయ వినియోదారుల కమిషన్ హెల్ప్ లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చునని అనంతరం కేసు పరిష్కారం కోసం ఈ వివరాలు ఆయా జిల్లా వినియోగదారుల కమిషన్కు పంపుతారన్నారు.కేసు పరిష్కారం అయ్యేవరకు అవసరమైన సలహాలు సూచనలు ఇస్తారని,పారా లీగల్ వాలంటీర్లు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో లీగల్ వాలంటీర్లు సిహెచ్. నాగమల్లేశ్వ రావు, సయ్యద్ తాహెర్ అహ్మద్,పలువురు వినియో గదారులు సీనియర్ సిటిజన్లు రిటైర్డ్ ఉపాధ్యా యులు, ఆదర్శ వేదిక సభ్యులు ఆనందరావు,ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ సమైక్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైద్యసేవ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**విశాలాంధ్ర – చీరాల :** ఎన్టీఆర్ వైద్య సేవ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించా లని ఏపీ ఆరోగ్య మిత్ర కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లా యీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బడుగురాజు అన్నారు. శనివారం 12వ తేదీ ట్రస్ట్‌లో జరిగిన చర్చలు విఫల మైన సందర్భంగా రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు సమస్యలు పరిష్కరించకపోతే విధులు బహిష్కరించి శాంతియుతంగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. బడుగు రాజు మాట్లాడుతూ క్యాడర్‌ను ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించాలని ట్రస్ట్ పరిధిలో వుండే సమస్యలను పరిష్కరించాల న్నారు.ట్రస్ట్ అధికారులు సమస్యలు పరిష్కరించకపోతే మార్చి నెల 17, 24, 27న డీసీ ఆఫీసు, మంగళగిరి ట్రస్ట్ ఆఫీసు వద్ద నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామ న్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు.

# పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్‌ను వాడరాదు

**విశాలాంధ్ర – పర్చూరు :** పర్యా వరణానికి హాని కలిగించే ప్లాస్టిక్‌ను వాడొద్దని ఎంపీ డీవో వి.ప్రద్యుమ్న కుమార్ పేర్కొ న్నారు. స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర,స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం పంచాయతీ సిబ్బంది,సచివాలయం సిబ్బంది అధికారులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి ఇంకొల్లు రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం మానవహారం ఏర్పడి ప్లాస్టిక్ వద్దు చేతి సంచే ముద్దు, ప్లాస్టిక్ నిషేధిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం, ప్లాస్టిక్ వాడకు ప్రాణాలు తీయకు అంటూ ప్ల కార్డులు ప్రదర్శించి నినాదాలు చేశారు. కార్యక్రమంలో పిఒపిఆర్డి కె.సత్యనారాయణ హౌసింగ్ ఏఇ రమేష్,పంచాయతీ రాజ్ ఏఇ శ్రీనివాసరావు,కార్యదర్శి మస్తాన్‌రావు, షేక్ గౌస్,వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగంతో ప్రజలకు వ్యాధులు

**– టిడిపి సీనియర్ నేత అనగాని శివప్రసాద్**

**విశాలాంధ్ర – రేపల్లె :** ప్లాస్టిక్ విని యోగం వలన కలిగే అనర్ధాలకు ప్రజలు బలి అవుతున్నారని, ప్రత్యా మ్నాయ మార్గాలను ఎంచుకోవాలని నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర– స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రి వద్ద మొక్కలు నాటి,సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలనే నినాదాంతో రింగ్ రోడ్ నుండి రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు.నెహ్రూ విగ్రహం సెంటర్‌లో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో శానిటేషన్ మెరుగుపరచటానికి ప్రజలు, వ్యాపార స్తులు సహకరించి స్వచ్ఛ రేపల్లెను సాధించుటలో భాగస్వా ములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ కట్టా మంగ, వైస్‌చైర్ పర్సన్ టి.కాశీ విశ్వనాథ గుప్త,కమీషనర్ కె.సాంబశివరావు, తాహసీల్దార్ యం.శ్రీనివాసరావు,శానిటరి ఇన్స్పెక్టర్ ఏ.రామచంద్రరావు, ఆర్య వైశ్య కళ్యాణ మండపం ప్రతినిధులు,మునిసిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది,మెప్మా సిబ్బంది,పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ

**విశాలాంధ్ర – యద్దన పూడి :** మండలంలోని యద్దనపూడి గ్రామంలో ప్లాస్టిక్ నిషేధంపై ఎంపీడీవో పిటీవీ కృష్ణ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రమును ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని, పర్యావరణాన్ని, పరిరక్షించాలని, ప్లాస్టిక్ సంచుల వాడకం మానేసి ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, కాగితపు, గుడ్డ సంచులు వాడి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని, ప్లాస్టిక్ వాడకం తగ్గించి,ప్రకృతి సంపదను కాపాడుకుందామన్నారు. డిప్యూటీ తహసీ ల్దార్ మస్తాన్‌రావు, సర్పంచ్ రేణుక పంచాయితీ సెక్రటరీ, సచివాలయం సిబ్బంది, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**విశాలాంధ్ర – చీరాల :** స్వచ్ఛ ఆంధ్ర కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని చీరాల డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి డి గంగాధరరావు అన్నారు. శనివారం చీరాలలోని కస్తూరిబా గాంధీ మునిసి పల్ గరల్స్ హైస్కూల్ సందర్శించి రివ్యూ రిజిస్టర్,ఎస్ఎంసి రిజిస్టర్‌లను పరిశీలి ంచి సంతృప్తి వ్యక్తం చేశారు. మండల విద్యాశాఖ అధికారి సుధావాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్‌రావు, పివి బాబు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**విశాలాంధ్ర – పర్చూరు :** 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాధికారి సత్యనారాయణ తెలిపారు.మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, వాటిలో 672 మంది విద్యార్థులు హాజరవు తారని తెలిపారు.పర్చూరు వైఆర్ హైస్కూల్లో 188 మంది,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 163 మంది,నాగులపాలెం ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్లో 268 మంది, జడ్పీ హైస్కూల్లో 53 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని,కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ సెంటర్లు పనిచేయకూడదని తెలిపారు.పరీక్షలు ప్రశాంత వాతావర ణంలో జరిగేందుకు ఏర్పాటు చేశామని ఎంఈఓ సత్యనారాయణ తెలిపారు.

# 17న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**విశాలాంధ్ర–రేపల్లె :** ఈనెల 17వ తేదీన రేపల్లె మునిసిపల్ కౌన్సిల్ హాల్‌లో ఉదయం 11 గంటలకు 62 అంశములతో సాధారణ కౌన్సిల్ సమావేశం జరుగుతుందని చైర్ పర్సన్ కట్టమంగ తెలిపారు. కావున కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, కోఆప్షన్ సభ్యులు అందరూ తప్పక హాజరుకావల సినదిగా ఆమె విజ్ఞప్తి చేశారు.

# వైసీపీ రాష్ట్ర మైనారిటీ విభాగ కార్యదర్శిగా షేక్ హుమయిన్ కబీర్

**విశాలాంధ్ర – చీరాల :** చీరాల అసెంబ్లీ నియోజకవర్గా నికి చెందిన షేక్ హుమయూన్ కబీర్‌ను పార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగ కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం చీరాల నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్‌కు సమాచారాన్ని అందిం చారు. కబీర్‌కు నియోజకవర్గ ఇంచార్జ్ కబీర్‌కు ఫోన్ ద్వారా సమాచారాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. తనను రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి చీరాల నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కరణం వెంకటేష్ తన రాజకీయ గురువు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అమృతపాణిలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

**విశాలాంధ్ర – చెరుకుపల్లి :** పదవ తరగతి పరీక్షలు రేపటి నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో కావూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేయడం జరిగింది.దాతల సహాయ సహకారాలతో చెరుకుపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. బలసుల పాలెం గ్రామానికి చెందిన ఆర్ ఎస్ఎస్ సభ్యులు కొనకాల రవికిరణ్ ఈ వస్తువులను అందించారు. ఆరుంబాక పెట్రోల్ బంకు యజమాని అంగిరేకుల సాంబశివరావు విద్యార్థు లకు ధ్రువీకరణ పత్రాలు భద్రపరచుకునేందుకు ఫైలు, పరీక్ష రాసేందుకు ప్యాడ్ అందించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఓ చంద్రశేఖర్ రెడ్డి,కార్యదర్శి టి.శేషగిరి రావు, గౌరవ అధ్యక్షుడు మంచాల విజయ్ కిషోర్, ఉపాధ్యక్షులు వీరంకి రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులకు పని భారం తగ్గించాలి

**విశాలాంధ్ర – బాపట్ల టౌన్ :** బాపట్ల మండలం కార్యదర్శు లు టార్గెట్‌తో కూడిన పని భారం తగ్గించమని కోరుతూ మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాబూరావుకి వినతి పత్రం అందజేశారు. బాపట్ల మండల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన

**విశాలాంధ్ర – వేటపాలెం :** ప్రతి నెలలోని 3వ శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్రాలో భాగంగా శనివారం జిల్లా పరిషత్ హైస్కూల్ పందిళ్ళపల్లిలో ప్రధానోపాధ్యాయులు మెడబలిమి శేఖరరావు అధ్యక్షతన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు సంబంధించి పిల్లలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. సచివాలయం సెక్రటరీ మాల్యాద్రి పిల్లలచే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా యండిఓ మెడబలిమి రాజేష్ సింగిల్ ప్లాస్టిక్

వాడకం వలన పర్యావరణానికి కలిగే దుష్ఫలితాలు గురించి,పాఠశాల ఆవరణ ప్రాంతంలోనూ, తమ ఇంటి పరిసరాలలోను ప్లాస్టిక్ రహితంగా మార్చ వలసిన ఆవశ్యకత గురించి,నిత్యజీవితంలో వివిధ వస్తువులు కొనుటకు వెళ్లేటప్పుడు గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగులు ఉపయోగించవలసిన ఆవశ్యకత గురించి పిల్లలకు తెలియజేసి,వాళ్ల తల్లిదండ్రులకు కూడా తెలియజేయమన్నారు. అనంతరం పిల్లలతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనకు సంబంధించి నినాదా లతో, బ్యానర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపియం అంజిబాబు,స్కూల్ మేనేజ్మె ంట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ చెరుకూరి రాం బాబు, బండ్ల భారతి,స్టాఫ్ సెక్రటరీ బుద్ధి మోహన రావు, ఉమ్మిటి వేణుగోపాలరావు, గుంటూరు శివ శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఇంటి పన్నులు చెల్లించండి..

## పురపాలక సంఘం అభివృద్ధికి సహకరించండి

**విశాలాంధ్ర-బాపట్ల టౌన్ :** బాపట్ల పట్టణ ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి అన్నారు. ఇప్పటికే తమ సిబ్బంది ద్వారా ప్రజల వద్దకు పంపించి ఇంటి పన్నులు, నీటి కుళాయి పన్నులు వసూళ్లు చేస్తున్నామని తెలిపారు.ఇంటి పన్ను వసూలు,నీటి పన్ను వసూలు చెల్లించకుండా ఉంటే మన బాపట్ల అభివృద్ధిని బాపట్ల ప్రజలే అడ్డుకున్న వారు అవుతారని నూటికి నూరు శాతం పన్ను చెల్లించి రాష్ట్రస్థాయిలో బాపట్ల పురపాలక సంఘాన్ని మొదటి స్థానంలో నిలబెట్టడంతో పాటు,ప్రస్తుత ఆర్థిక సంవత్సర ఇంటి పన్ను వసూళ్లతో ముడిపడి ఉన్న 15వ ఆర్థిక సంఘం నిధులను బాపట్ల తెచ్చుకునే విధంగా బాపట్ల ప్రజలు సహకరిస్తారని ఆశిస్తున్నామన్నారు. పట్టణ అభివృద్ధి ప్రజలపైనే ఆధారపడి ఉందని ప్రజలందరి సహకారంతోనే అభివృద్ధికి శ్రీకారం చుడతామని ఆయన పిలుపునిచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..మరో వ్యక్తికి గాయాలు

**విశాలాంధ్ర - వేమూరు :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం వేమూరులో చోటుచేసుకుంది. వేమూరు పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం కటివరం గ్రామానికి చెందిన బత్తి శ్రీధర్ (28) గుంటూరు మంగళ దాస్‌నగర్‌కు చెందిన తోట సోముకుమార్‌తో కలిసి కొల్లూరు వైపు నుంచి మోటార్ బైకుపై తెనాలి వెళుతుండగా తెనాలి వైపు నుంచి వస్తున్న టాటా ఏసీ వాహనాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో శ్రీధర్ అక్కడికక్కడే మృతి చెందగా సోముకుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి.గాయాలపాలైన సోము కుమార్‌ను చికిత్స నిమిత్తం వేమూరు ప్రభుత్వ వైద్యశాలకు,మృతి చెందిన శ్రీధర్‌ను పోస్ట్‌మార్టమ్ నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి కృష్ణ తెలిపారు.

## ఫార్మసీ విద్యార్థులకు డెంటల్ హెల్త్ చెకప్

**విశాలాంధ్ర - బాపట్ల టౌన్ :** బాపట్ల కాలేజీ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులకు సిబార్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ఆధ్వ ర్యంలో శనివారం డెంటల్ హెల్త్ చెకప్ అవగాహన సదస్సు నిర్వహించా మని బాపట్ల ఎడ్యుకేషన్స్ సొసైటీ అధ్య క్షులు ముప్పలనేని శ్రీనివాసరావు తెలిపారు. డాక్టర్ తాళ్లూరి దేవకి,డాక్టర్ పొట్లూరి రాజశేఖర్‌లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దంతాల సంరక్షణ, దంతాల ఆరోగ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. తరచూ దంతాలు గార పట్టడం, చిగురు సమస్య, పళ్ళ వరుస, పుచ్చు పళ్ళు వంటి సమస్యలతో ఎందరో బాధపడుతున్నారని కానీ వారు సరైన వైద్యం చేయించుకోవడం లేదని, ఇలానే వదిలేస్తే సమస్యలు మరింత పెరుగుతాయన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు, అధ్యాపక బృందం డెంటల్‌హెల్త్‌చెకప్ చేయించుకున్నారు. సెక్రటరీ నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపన అందరి బాధ్యత

**విశాలాంధ్ర - మార్టూరు :** ప్లాస్టిక్ రహిత సమాజాన్ని స్థాపించి ఆరోగ్యం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని కొలలపూడి సర్పంచి ఎం.సతీష్ కుమార్ అన్నారు.శనివారం కొలలపూడిలో స్వర్ణాంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు, సచివాలయ ఉద్యోగులతో ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నెలకొల్పాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఆటో స్టాండులో ప్రతిజ్ఞ చేయించారు. సచివాలయంలో గ్రామ సభ నిర్వహించి స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గురించి వివరించారు. సచివాలయ సిబ్బంది శంకర్, తేజ, వైద్య సిబ్బంది భవాని, మౌనిక, అశ్వని, ఫీల్డ్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, అంగన్వాడీ సిబ్బంది, ఆశా సిబ్బంది, మాజీ సర్పంచ్ గాలి అర్జయ్య, మోహనరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపాలెం వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టండి

**విశాలాంధ్ర-బాపట్ల టౌన్ :** ఉప్పరపాలెం రోడ్‌లోని రైల్వే గేటు వద్ద రోడ్డు అండర్ బ్రిడ్జిని త్వరితగతిన నిర్మించాలని పౌర సమాఖ్య సభ్యులు శనివారం విజయవాడ రైల్వే డివిజనల్ మేనేజర్ నరేంద్ర పాటిల్‌కు ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు విజ్ఞప్తి చేశారు.ఎక్కువ ఎత్తులో ఆర్‌యుబి నిర్మించక పోయినా ద్విచక్ర వాహనదారులకు, కార్లు, ఆటోలకు అనువుగా ఉండే విధంగా నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గేటు వేస్తే, ప్రజలు ఎక్కువసేపు వేచి ఉండాల్సి వస్తుందని తెలిపారు. అలాగే నాలుగో నెంబర్, ఐదో నెంబర్ ప్లాట్ ఫామ్‌లకు లిఫ్ట్ సౌకర్యం వెంటనే కల్పించాలని కోరారు. రైలుపేటవాసులకు ఉపయోగపడే విధంగా ఫుట్ బ్రిడ్జి నిర్మాణాన్ని కూడా వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు.ప్లాట్ ఫామ్‌లపై చెప్పులు జారిపోయే విధంగా ఉండే టైల్స్ కాకుండా, రఫ్ టైల్స్‌ను వాడాలని డిఆర్ఎం దృష్టికి తెచ్చారు. వందే భారత్,జిటి ఎక్స్‌ప్రెస్ వంటి పలు రైళ్లు బాపట్ల స్టేషన్లో ఆపించాలని విజ్ఞప్తి చేశారు.వినతి పత్రం అందించిన వారిలో పౌర సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ కె.విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు జమూద్ భాషా, సమాఖ్య సభ్యులు తోట రామాంజనేయులు, ఉన్నారు.

## ఘనంగా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం

**విశాలాంధ్ర - బాపట్ల :** కల్తీ పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని డిఎస్ఓ ఇ.బి విలియమ్స్ కోరారు.రాష్ట్ర పౌర సరఫరాల కమిషన్ వారి ఉత్తర్వుల మేరకు ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ వేడుకలు వెదుళ్ళపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించారు.ముఖ్య అతిథిగా డిఎస్ఓ ఐబి విలియమ్స్ హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్,జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం కన్వినర్ డి.ఇమ్మానియేలు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, ప్రకృతి వనరులను రక్షించాలని, ఆహార పదార్థాలను వేస్ట్ చేయకూడదని, విద్యార్థులు రంగులు, రసాయనాలతో కూడిన కల్తీ పదార్థాలను తిని అనారోగ్యానికి లోను కాకుండా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రణీత్ కల్తీ పదార్థాలపై అవగాహన కల్పించారు. జిల్లా సైన్స్ అధికారి సాదిక్,హైస్కూల్ హెడ్మాస్టర్ సుబ్బారావు, వినియోగ దారుల సంఘాల నుండి కరిముల్లా, బాలాజీరెడ్డి, డిసిపిసి సభ్యులు కట్టా శ్రీనివాసరావు, ఎస్‌డి మతీన్, స్కూలు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత ఆరోగ్య శిబిరం

**విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం :** బుడే సాహెబ్ మెమోరియల్ సొసైటీ అల్లూరు వారి ఆధ్వర్యంలో ఒమేగా హాస్పిటల్స్ గుంటూరు వారి సౌజన్యంతో ఈ నెల 16వ తేదీ ఆదివారం హెల్త్ కేర్ మెడికల్స్ అల్లూరులో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నట్లు బుడే సాహెబ్ మెమోరియల్ సొసైటీ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ షేక్ ఫజల్ రహమాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీపీ, షుగర్, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్,రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లాంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ ఎంజీ.నాగ కిషోర్ వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## చావలిలో స్వర్ణాంధ్ర- దివాస్

**విశాలాంధ్ర - వేమూరు :** స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని చావలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల పరిసరా లను శుభ్రం చేసి విద్యార్థులకు పలు సూచనలు అందజేశారు. ఎంపీ డీవో శ్రీమన్నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు పారిశుధ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని గుర్తు చేశారు.ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విష్ణు మొలకల శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ సోమరౌతు పెద్దపద్దయ్య, గ్రామ టీడీపీ అధ్యక్షులు పట్టెల దశరథి, నాగమల్లే శ్వరరావు, గ్రామ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా పారిశ్రామిక వేత్తగా ఎదగాలి

**విశాలాంధ్ర - బాపట్ల టౌన్ :** ప్రతి కుటుంబంలో ఒకరు మహిళా పారిశ్రామిక వేత్తగా తయారుచేయటం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆశయమని కెవిఐసి అసిస్టెంట్ డైరెక్టర్ వి.కోటిరెడ్డి పేర్కొన్నారు.బాపట్ల స్థానిక స్త్రీశక్తి మండల సమైక్య కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిశ్రమల కేంద్రం ఖాదీ గ్రామీణ పరిశ్రమ సంస్థ వారి సౌజన్యంతో ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవిఐసి డైరెక్టర్ ఎస్.గ్రీప్ పాల్గొని మాట్లాడుతూ ఇది గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు భారత ప్రభుత్వం ప్రారంభించిన క్రెడిట్-లింక్డ్ సబ్సిడీ పథకం అన్నారు. చిన్న వ్యాపారం నుంచి పారిశ్రామిక వేత్తలుగా ఎదిగే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక రకమైన ఏర్పాట్లు చేసిందని అవసరమైన శిక్షణ ఇవ్వటం మౌలిక వసతులు మార్కెటింగ్ వసతులు సాంకేతిక నైపుణ్యాలను కల్పించడ లలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందన్నారు. మహిళలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపారం చేసుకునే అవకాశాన్ని కలిగి ఉంటారని అంతేకాకుండా ఆహార ఉత్పత్తుల యూనిట్లు పెట్టే అవుత్సాహిక పారిశ్రామికతలకు అనుమతులు ఆన్లైన్లోనే పొందే విధంగా డిజిటల్ అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ ఉత్పత్తుల మీద దానికి ఐటిసి రిలయన్స్ హిందుస్థాన్ ఎల్ అండ్ టి లాంటి మల్టీ నేషనల్ సంస్థల ద్వారా మార్కెటింగ్ చేయటానికి ప్రభుత్వం ఒప్పందాలు చేస్తుందని వివరించారు. ఏపియంలు ఎన్.శ్రీనివాసరెడ్డి,డి.సురేష్, సిసిలు వివిధ గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

## మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**విశాలాంధ్ర-చీరాల :** ఎండలు పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని,చీరాల ప్రాంతంలో కార్మికులు, కష్టజీవులు ఎండ ప్రభావానికి పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కొద్దిపాటి ఉపశమనం కోసం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశామని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ అన్నారు. శనివారం చీరాల గడియార స్తంభం సెంటర్లో దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షేక్ జిలానీ మాట్లాడుతూ ప్రతి ఏటా దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేస్తున్నామని, ప్రజలకు సేవ చెయ్యడంలో ఆత్మ సంతృప్తి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు పోకల వెంకట చలపతి రావు, సమర్, అహ్మద్, జానీ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి**

**విశాలాంధ్ర - నిజాంపట్నం :** ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరూ కృషి చేసి పర్యావరణ అభివృద్ధికి పాటుపడాలని ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి పిలుపు నిచ్చారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడో శనివారం నిజాం పట్నం పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి మోడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి హాజరై ప్లాస్టిక్ వస్తువులు వాడకం వల్ల వచ్చే అనర్థాలు,పర్యావరణ పరిరక్షణ, తడి-పొడి చెత్త వేరు చేసేవిధానం గురించి మహిళలకు,విద్యార్థులకు అవగా హన కల్పించారు.ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్లలోని తడి, పొడి చెత్తను వేరు చేసి డస్ట్ బిన్‌లలో వేసి ఉంచి విధుల్లో పంచాయితీ చెత్త వాహనం వచ్చినప్పుడు అందులో వేయాలని సూచించారు. మెయిన్ బజార్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ వెళ్లి మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. ఏపిఎం మస్తాన్‌రావు, సచివాలయం సెక్రటరీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కనిగిరి డయాలసిస్ సెంటర్‌కు నూతన పరికరాలు

**విశాలాంధ్ర - కనిగిరి:** నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ కు నూతనంగా వచ్చిన ఫ్రెజినీస్ మిషన్లను ఎమ్మెల్యే ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కొత్త మిషన్లతో, అదనంగా 10 మంది రోగులకు డయాలసిస్ సేవలు అందించే అవకాశంతో పాటు కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న రోగులకు మెరుగైన వైద్యం అందించవచ్చన్నారు. అనంతరం ఆసుపత్రిలోని కంగారు మదర్ కేర్ సెంటర్ లో ఉన్న తల్లీబిడ్డల ఆరోగ్య పరిస్థితిని తెలు సుకుని, వారికి అవసరమైన సౌకర్యాలు అందు బాటు లో ఉంచాలని అధికారులకు సూచించారు. కేయంసి ప్రాముఖ్యత, శిశు ఆరోగ్య సంరక్షణ గురించి అవగాహన కల్పిం చారు. ఓ ప్రమాదంలో గాయపడి చికిత్స తీసుకుం టున్న చిన్నారిని పరామర్శించి అతని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చిన్నారి తల్లి దండ్రులను ఓదార్చి అత్యుత్తమ వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు తెలిపారు. తదనంతరం ఆసుపత్రి లో చికిత్స తీసుకుంటున్న రోగుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించి, మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వా సుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఆధునీకరణ కోసం అచ్చాల తిరుపతమ్మ రూ.20వేలు, గుంటక సుబ్బారెడ్డి రూ.51వేలు విరాళంగా అందజేశారు. అభిమానులు, సేవాభావం కలిగిన వ్యక్తులు ఆసుపత్రి అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆసుపత్రి వైద్యాధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్రపై అవగాహన ర్యాలీ

**విశాలాంధ్ర-నాగులుప్పలపాడు :** పారిశుధ్య పరిరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఒంగోలు డివిజనల్ అభివృద్ధి అధికారి (ఎస్ ఏసీ), ఎంపీడీవో వై. మహాలక్ష్మి పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమె బి.నిడమనూరు, కే.తక్కెళ్ల పాడు గ్రామాల్లో పర్యటించారు. ప్రజలకు పరిశుధ్య పరిక్షణపై అవగాహన కల్పించారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో అవగాహన కల్పిస్తా మన్నారు. ప్రజలు కూడా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ప్రభుత్వ ఆశయంలో భాగస్వాములు కావాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. మండల యూనిట్ ఇంచార్జ్ కాకర్ల లక్ష్మీవరప్రసాద్ ఆయా గ్రామాల సర్పంచులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సాయికల్పనారెడ్డి

**విశాలాంధ్ర-కొమరోలు :** మండలంలోని నల్లగుంట్ల గ్రామంలో చిన్నారెడ్డి వెంకటేశ్వరరెడ్డి కుమార్తె వివాహ కార్యక్రమంలో గిద్దలూరు మాజీ శాసనసభ్యులు పిడతల సాయికల్పనారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి జయరావు, గుడిపాటి బాబు, నూరుద్దీన్, బాబు, నల్లగుంట్ల ఎంపీటీసీ చెన్నారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, చల్లా అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డార్క్ డీల్స్‌ను ఆదరించండి

**విశాలాంధ్ర-వెలిగండ్ల :** సమీరా ఫిలిమ్స్ బ్యానర్ పై నిర్మించిన ఓటిటి చిత్రం డార్క్ డీల్స్ చిత్రాన్ని ఆదరించాలని తెలుగు దేశం చిత్ర నిర్మాత, కనిగిరి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి కోరారు. శుక్రవారం ప్రకాశం జిల్లా అద్దంకి మండలం సింగరకొండలో ప్రసన్నాం జనేయ స్వామి తిరునాల సందర్భంగా ఏర్పాటుచేసిన టీడీపీ ప్రభ పైన రాము చిత్రం టీజర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ క్రమంలో రాము చిత్ర బృందాన్ని అభినం దించి శుభాకాంక్షలు తెలియజేశారు. డైరెక్టర్ కిరణ్ మాట్లాడుతూ చిత్రం చిత్రీకరించామని ప్రేక్షకు ఆదరణ పొందుతుందని తెలియజేశారు మా యొక్క చిత్రాన్ని విజయవంతం చేయాలని కోరారు నిర్మాత కసునూరి మౌలాలి మాట్లాడుతూ మా యొక్క చిత్రం యువతకి ఒక మెసేజ్ లాంటిదని డ్రగ్స్ పైన ఎన్నో చిత్రాలు వచ్చిన మరొక డిఫరెంట్ సబ్జెక్ట్ అని సినిమా చాలా బాగా వచ్చిందని ప్రేక్షకులు మా చిత్రాన్ని ఆదరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆర్టిస్ట్ జయరాం రెడ్డి మేఘా ఈవెంట్ ఆర్గనైజర్ డేవిడ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**విశాలాంధ్ర-సీఎస్‌పురం :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మండల కేంద్రమైన సీఎస్‌పురం లోని మసీదు పరిధిలో ఉపవాసం ఉంటున్న ముస్లిం సోదరీమణులకు ఆర్ఎంఎస్ కళ్యాణ మండపంలో సీఎస్‌పురంకు చెందిన తిరుమలశెట్టి శ్రీరాములు నాయుడు ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు. ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపి అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఇఫ్తార్‌విందును ఏర్పాటు చేసిన తిరుమలశెట్టి శ్రీరా ములు నాయుడుకు ముస్లిం సోదరీ సోదరీమణులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి మహేంద్ర, వెంకటరావు, షేక్ మాబు, పఠాన్ ఖాజామస్తాన్, షబ్బీర్, షేక్ జాని, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

**విశాలాంధ్ర-ముండ్లమూరు :** వైసీపీ కార్యకర్తలకు ప్రతిక్షణం అండగా ఉంటా నని జిల్లా సర్పంచ్ల సంఘం మాజీ ఉపాధ్యక్షుడు, మండల వైసీపీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని పసుపుగల్లు గ్రామ లోని ఆయన నివాసంలో శనివారం కార్యకర్తల సమావేశం నిర్వహిం చారు. జెడ్పీటీసీ సభ్యుడు తాతపూడి మోజస్ రత్నం రాజు అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వైయస్ఆర్సీపీని బలోపేతం చేస్తూ కార్యకర్తలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని ఆయన తెలిపారు. కార్యకర్తలకు ఎలాంటి అవసరం వచ్చిన అందుబాటులో ఉంటాన న్నారు. చింతా శ్రీనివాస్‌రెడ్డికి మండల దళిత నేతలు పూలమాలలు వేసి దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పులిపాడు మాజీ సర్పంచి దాసరి ఏలియా, కుంటా అచ్చారావు, పాలే పోగు డగ్లస్, తాతపూడి దేవయ్య, తప్పేట డేవిడ్, అచ్చు కట్ల నాగరాజు, గండి రాకేష్ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించండి

**విశాలాంధ్ర-పుల్లలచెరువు :** సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను వినియోగించ కుండా ప్రజలందరూ తమ వంతు బాధ్యత వహి ంచాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. పరిసరాలను పరి శుభ్రంగా ఉంచడంతో పాటు జీరో వేస్ట్ మార్కెట్ల ఆవిష్కరణ దిశగా ప్రభుత్వం తీసుకుం టున్న చర్యలకు ప్రజలందరూ సహకరించాలని ఆమే కోరారు. ఈ కార్యక్ర మంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ పాల్గొని మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతినెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛత దివస్ లో భాగంగా మండల కేంద్రమైన పుల్ల చెరువు లో స్థానిక మండల పరిషత్ మండల విద్యా వనరుల, మండల గృహ నిర్మాణ శాఖ కార్యాలయ పరిధిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి బట్టతో, జ్యూట్‌తో చేసిన సంచుల వినియోగాన్ని పెంచేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పారిశుద్ధ కోఆర్డినేటర్ ,పరిషత్ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు మొదలగు వారు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**విశాలాంధ్ర-కొండపి:** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలి పారు. స్వర్ణాంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన కొండపిలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి పాల్గొన్నారు. జాల్లపాలెం రోడ్ లోని రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను జెసిబి తో మంత్రి స్వయంగా తొలగించి మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత అందరి మీద ఉందన్నారు. చెత్తను రోడ్లకు ఇరు వైపులా వేయకూడదని డంపింగ్ యార్డ్‌లోనే చెత్త వేసే విధంగా పంచాయతీ పాలకులు చర్యలు తీసుకోవాలన్నారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకం నిషేధంపై అవగాహన

**విశాలాంధ్ర-కొనకనమిట్ల :** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఆయా గ్రామ సర్పం చులు పంచాయితీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడకం నిషేధం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకం బదులు గుడ్డ సంచులను వాడాలని, గ్రామాల్లో వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచనల చేశారు. ఆయా గ్రామ పంచాయతీ సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేడు నాగిరెడ్డిపల్లి హాస్పటల్‌కి ఎమ్మెల్యే రాక

**విశాలాంధ్ర-వెలిగండ్ల :** మండలంలోని నాగిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆస్పటల్ నందు రూ.6 లక్షల రూపాయలతో దాతల సహకారంతో హాస్పటల్ ఆవరణ నందు పలు అభి వృద్ధి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల అధ్య క్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఉదయం 10 గంటలకు వస్తారని నాగిరెడ్డిపల్లి, కొట్టాల పల్లి, కేవీపురం, మరపగుంట్ల గ్రామాలలోని నాయ కులు కార్యకర్తలు పాల్గొని పై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

## మంచినీటి సమస్య పరిష్కరించిన సర్పంచ్

**విశాలాంధ్ర-గిద్దలూరు :** మండలం లోని నరవ గ్రామపంచాయతీ పరిధి లోని బయనపల్లి గ్రామంలో మంచి నీటి సమస్యను పరిష్కరించినట్లు నరవ గ్రామ సర్పంచ్ బండి శ్రీనివాసులు తెలిపారు. గ్రామంలోని దూదేకుల వీధిలో మంచినీటి ఇబ్బందులతో వీధి ప్రజలు అవస్థలు పడుతుండగా గ్రామ సర్పంచ్ బండి శ్రీనివాసులు నూతన బోరు ఏర్పాటు చేసి శనివారం మోటారు బిగించి నీటి సరఫరా చేశారు. గత కొంతకాలంగా గ్రామస్తులు నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాబోయే వేసవిలో నీటి కోసం గ్రామస్తులు ఇబ్బందులు పడకుండా నూతన బోరు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ బండి శ్రీనివాసులు తెలిపారు. నీటి సమస్య పరిష్క రించిన గ్రామ సర్పంచి శ్రీనివాసులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే తహశీల్దార్ కార్యాలయ్యాన్ని పరిశీలన

**విశాలాంధ్ర -చీమకుర్తి :** స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా చీమ కుర్తి విచ్చేసిన ఎమ్మెల్యే బి ఎం విజయ్ కుమార్ శనివారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలిం చారు. మండల తాసిల్దార్ కార్యాలయం పైన స్లాబు పచ్చికలు ఊడిపోయా యని వర్షం వస్తే కారుతున్నదని కార్యాలయంలో ఉండటానికి ఇబ్బందిగా ఉందని మండల ఎమ్మార్వో డి బ్రహ్మయ్య ఎమ్మెల్యేకి తెలిపారు. ఎమ్మార్వో ఆఫీస్ లోని ప్రతి గదిని పరిశీలించారు.టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ రమణయ్య, టిడిపి సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పరిసరాలు శుభ్రంగా ఉంచాలి

**విశాలాంధ్ర-పామూరు రూరల్ :** తమ ఇంటికి తో పాటు పరిసరాలను శు భ్రముగా ఉంచుకోవాలని ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య ఉన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని చింతల పాలెం గ్రామంలో పారిశుధ్య పనులపై పర్యవేక్షణ, ప్లాస్టిక్ నివారణపై అవగా హన కార్యక్రమంలో ఎంపీడీవో బ్రహ్మయ్య పాల్గొన్నారు. ఎంపీడీవో మాట్లా డుతూ ప్లాస్టిక్ వాడకం వలన కాలుష్యంతో పర్యావరణం దెబ్బతిని మానవ మనుగడకు ముప్పు ఏర్పడుతుందన్నారు. ఈ ఓ ఆర్ డి జి వి అరవిందారెడ్డి, మండల టిడిపి నాయకులు సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుదాం

**విశాలాంధ్ర - రేపల్లె :** ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుదామని రేపల్లె ప్రభుత్వ ఏబి ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ రవిచంద్ర కుమార్ ఉన్నారు. స్థానిక ఏబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రతీ నెలా మూడవ శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తలపెట్టినస్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో నిర్వహించే పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా శనివారం ఏబిఆర్ కళాశాల విద్యార్థులందరూ వివిధ జట్టులుగా ఏర్పడి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను కళాశాల ఆవరణలో శుభ్రపరిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీసీ రవి చంద్ర కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా విద్యార్థులు ప్లాస్టిక్‌ని వాడకుండా పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కళాశాల కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎమ్.దాసు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి తమ ఇంటినుండి,తమ ఊరి నుండి ప్లాస్టిక్‌ని వాడకుండా నిషేదించాలన్నారు. కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కమిటీ సభ్యులు డాక్టర్ ఎం.బుజ్జిబాబు, కె.బాలాగుర వయ్య,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## వైభవంగా నెల్లెమ్మ తిరుణాల మహోత్సవం

**విశాలాంధ్ర - చెరుకుపల్లి :** ఆరుంభాక గ్రామ దేవత నెల్లెమ్మ, ముత్యాలమ్మ, పోతు రాజు స్వామి వార్ల తిరునాళ్ల మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఆరుంబాక పంచాయతీ పరిధిలో గ్రామా లైన ఏమినేనివారిపాలెం, పొదిల వారిపాలెం, పులిగడ్డవారి పాలెం గ్రామాల నుండి భక్తులు అమ్మవారికి పసుపు కుంకుమలు, పొంగళ్ళు సమర్పించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభలు భక్తులను అలరించాయి.రాత్రికి ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.తిరునాళ్ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐట అనిల్‌కుమార్ పటిష్ట భద్రత చర్యలు తీసుకున్నారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**విశాలాంధ్ర - కర్లపాలెం :** గ్రామాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివాస్ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేసినప్పుడే స్వర్ణాంధ్ర కల సాకారం అవుతుందని ఎంపీటీసీ తాంద్ర సాంబశివరావు పేర్కొన్నారు.మండలంలోని నల్లమోతువారిపాలెం గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామాలలోని వీధులను శుభ్ర ప్రచుకోవటంతో పాటు ముఖ్యంగా విద్యార్దులు ఆడుకునే పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రటరీకి సూచించారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు.సచివాలయం సిబ్బందితో పాటు ప్రజల చేత స్వచ్ఛత దివస్ ప్రతిజ్ఞ చేసి,గ్రామంలో స్వచ్ఛత దివస్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ పి.వెంకటేశ్వరరావు,గ్రామ పెద్దలు మాడా శ్రీనివాసరావు,టిడిపి ఇన్చార్జి మునిపల్లె చిన్న,జనసేన ఇన్చార్జి గరిగంటి శ్రీనివాసరావు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

**విశాలాంధ్ర - బాపట్ల :** జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛత దివస్ కార్యక్రమంలో పాల్గొని శనివారం పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛత దివస్ కార్యక్రమన్నిజిల్లా వ్యాప్తంగా పోలీస్ కార్యాలయాలు, స్టేషన్‌లలో నిర్వహించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో ఎఆర్ డిఎస్పీ విజయ సారధి, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఆర్.ఐ మౌలుద్దీన్, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛత దివస్ కార్యక్రమంలో పాల్గొని కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. అదనపు ఎస్పీ చీపురు చేత పట్టి కార్యాలయ ప్రాంగణంలోని చెత్తను ఊడ్చారు. చెట్లకు పాదులు ఏర్పాటు చేసి వాటికి నీళ్ళు పోశారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ క్రమ శిక్షణకు మారు పేరైన పోలీస్ శాఖలో విధులు నిర్వహించే పోలీసులు ఎంత క్రమశిక్షణతో ఉంటారో వారు విధులు నిర్వహించే పరిసరాలు కూడా అంతే పరిశుభ్రంగా ఉంచాలన్నారు.చెత్తాచెదారం, కాగితాలు ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వాటికి డస్ట్ బిన్‌లు ఏర్పాటు చేసుకొని వాటిలో వేయాలన్నారు. విధులు నిర్వహించే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆహ్లాదకరంగా విధులు నిర్వహించవచ్చునన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

- ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్, కృతికా శుక్ల

**విశాలాంధ్ర - బాపట్ల :** ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్, జిల్లా ప్రత్యేక అధికారి కృతికా శుక్లా తెలిపారు. బాపట్ల పట్టణం బాపట్ల జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని జిల్లా ప్రత్యేక అధికారి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్స రం పరీక్షల తీరు, పరీక్షా కేంద్రంలో వనరులను ఆమె పరిశీలించారు. ఇంటర్మీడి యట్ పరీక్షలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యంత్రాంగం పకడ్బందీగా చర్యలు తీసుకుందని ప్రత్యేక అధికారి చెప్పారు.బాపట్లలోని అన్ని పరీక్ష కేంద్రాలలో ప్రశాంతంగా పరీక్షలు జరిగాయన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా యంత్రాంగం చర్యలు తీసుకుందన్నారు. జిల్లాలో 36 పరీక్షా కేంద్రాలలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరిగాయని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రత్యేక అధికారికి వివరించారు. 7,979 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు రాయాల్సి ఉండగా 7,710 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు.మిగిలిన 269 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ప్రత్యేక అధికారి దృష్టికి తెచ్చారు.వారి వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,కళాశాల ప్రధానాచార్యులు జి.కోటేశ్వరరావు,పరీక్షా కేంద్రం సిఎస్ టి.భవాని తదితరులు ఉన్నారు.

# ఘనంగా కాన్షిరామ్ జయంతి

**విశాలాంధ్ర - చీరాల :** మహాత్మ జ్యోతిరావు పూలే,అంబేద్కర్ సిద్ధాంతాలను అనుసరించి బహుజన రాజ్యాధికారం సాధించి చూపించిన నాయకుడు మాన్యశ్రీ కాన్షిరామ్ అని బిఎస్పీ చీరాల నియోజకవర్గ అధ్యక్షులు గొర్రెపాటి రవికుమార్ అన్నారు.కాన్షిరామ్ 91వ జయంతి సందర్భంగా చీరాల బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గడియారస్థంభం సెంటర్‌లోని కాన్షిరామ్ విగ్రహా నికి పూలమాలలు వేసి,స్వీట్లు పంచి ఘనంగా నివాళు లర్పిచారు. గొర్రెపాటి రవికుమార్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షిరామ్ దేశ రాజకీయ చరిత్రను మరో కోణంలో చూపించిన మహాయోధుడు, డబ్బులు లేని పేద బడుగు వర్గాల ప్రజల నుంచి దేశ జనాభాలో ఎవరు జనాభా ఎంతో అన్ని రంగాల్లో వారి వాటా అంతే అని నినదించరన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలను చట్టసభల్లో అధికార ప్రజా ప్రతినిధులుగా కొలువు దీర్చి ప్రపంచం మొత్తం పెట్టుబడి సిద్ధాంతం చుట్టు పరిభ్రమిస్తుంటే ఎవరికి ఇష్టం ఉన్నా లేకున్నా భారత రాజకీయ చట్రాన్ని బాబా సాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతం చుట్టూ తిప్పిన అపర నవయుగ రాజకీయ చాణిక్యుడన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఇంచార్జి చిట్టిమల సంగీతరావు, పట్టణ అధ్యక్షులు వల్లెపు వాసు,చీరాల మండల అధ్యక్షులు పాల్, నాయకులు కలామ్, పుల్లయ్య, వంశీకృష్ణ, పృథ్వీ రాజ్, జితేంద్ర, శివప్రసాద్, చీరాల సాధన సమితి నాయకులు శీలం రవి, దళిత బహుజన పార్టీ నాయకులు షేక్ జిలాని,పాస్టర్లు దానియేలు, నాతాను, కార్యకర్తలు సుధాకర్, ఆదాం, చిరంజీవి, డేవిడ్, సత్యం, శంకర్ పాల్గొన్నారు.

## పది పరీక్షలకు సర్వం సిద్ధం

**విశాలాంధ్ర - మార్టూరు :** 10వ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధమైనట్లు మండల విద్యాధికారి ఎంసిహెచ్ వస్త్రం నాయక్ తెలిపారు. మండల ంలో 5 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, వాటిలో 957మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాయను న్నట్లు తెలిపారు.మార్టూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,రాయల్ హై స్కూల్ శ్రీచైతన్య,వలపర్ల ద్రోణాదుల హైస్కూల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సోమవారం నుండి నిర్వహించనున్న పరీక్ష కేంద్రాలలో ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఆరోగ్యశాఖ వారి సహకారం తీసుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలని వస్త్రం నాయక్ తెలిపారు.

## ఘనంగా చెన్నకేశవ స్వామి వార్షికోత్సవం

**విశాలాంధ్ర - యద్దనపూడి :** మండలంలోని చింతపల్లిపాడు గ్రామంలో చెన్నకేశ్వర స్వామి దేవస్థానం అనంత వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు నారాయణ శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో సుప్రభాత సేవ, తోమాల మండల ఆరాధనలు మూల మూర్తి విశేష అర్చనలు నిర్వహిం చారు. తదుపరి భక్తులు స్వామి వారికి చేయించిన రజిత కిరీటములను మూల మూర్తులు ఉత్సవమూర్తులకు అలంకరించారు.అర్చకులు దీవి మురళీకృష్ణ స్వామి రుత్విక్, నారాయణ మనోజ్ దీవి రాంగోపాల్ శాంతి హోమం నిర్వహించారు. గ్రామస్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.